www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -329 గురువారం 13 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



# కులగణనకు మరో అవకాశం

- శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన
- 16నుంచి 28 వరకు
- ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి
- 42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం
- చట్టబద్ధత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం
- మీడియాకు వివరించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం**

హైదరాబాద్,ఫిబ్రవరి12ప్రజావినికిడి:
తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

- న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
- రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
- అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన




హైదరాబాద్,ఫిబ్రవరి12ప్రజావినికిడి:: తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల

# బిసిలకు సిఎం క్షమాపణ చెప్పాలి

- కులగణన తప్పనిరాష్ట్ర ప్రభుత్వంఅంగీకరించడం హర్షణీయం
- :బిఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్‌కెటిఆర్



# ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

**మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12ప్రజావినికిడి: ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు.



మిగతా 2లో

# మోదీ 'క్లోజ్ ఫ్రెండ్' మనవాళ్లను బానిసల్లా



**చూస్తున్నాడు: ఖర్గే**

ఇటీవల అక్రమ వలసదారులను భారత్ తిప్పిపంపిన అమెరి

2లో



# సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

**కష్టపడకుండానే డబ్బులు వస్తే..పనిచేస్తారా**

**- పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు**


# ఏకగ్రీవమైన చోట నోటాకు నో

పల్లెపోరులో బలవంతపుఏకగ్రీవాలకు చెక్ పెట్టేందుకు ఇదే సరైన మార్గమనికొన్ని పార్టీల మద్దతు నిరాకరించిన కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపినబిఆర్ఎస్ తుది నిర్ణయంప్రభుత్వానిదేనన్న ఇసి

2లో

# నేడు పార్లమెంట్‌కు కొత్త ఐటి బిల్లు

- కొత్తగా టాక్స్ ఇయర్ చేరిక అసెస్‌మెంట్ ఇయర్ తొలగింపు మరింత సరళంగా ,
- సంక్షిప్తంగా, స్పష్టంగా ఉండనున్న కొత్త చట్టం
- డిజిటల్ గవర్నెన్స్, ఆధునిక విధానాలకు చోటు ఉద్యోగుల స్టాక్ ఆప్షన్స్, పన్ను వ్యవస్థపై స్పష్టత స్వతంత్రంగా కొత్త పథకాలు అమలు చేసే అధికారం కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుకు దఖలు



2లో

# రేషన్‌కార్డుల రద్దీ

## వేల సంఖ్యలో క్యూ కట్టిన జనం,

- మొరాయించిన సర్వర్లు దాదాపు
- 18లక్షల రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు
- అవకాశం కొత్త కార్డుల కోసం
- కులగణనలో 7 లక్షలు, ప్రజావాణిలో
- 12.5లక్షల దరఖాస్తులు ఛార్జీలు
- పెంచిన మీసేవ నిర్వాహకులు నిరంతర
- ప్రక్రియ అంటున్న పౌరసరఫరాల శాఖ

హైదరాబాద్,ఫిబ్రవరి12ప్రజావినికిడి:
రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులపై ఉత్కంఠ నెలకొంది. దాదాపు నా లుగు సంవత్సరాల తర్వాత కొత్త రేషన్



కార్డుల ద రఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావడంతో ప్రజలు ఒక్కసారిగా మీసేవా కేంద్రాల ముందు క్యూ క ట్టారు. దాంతో మీ సేవా నిర్వహకులకు, స్థానిక పోలీసుల యంత్రాంగానికి తలనొప్పిగా మారింది. రేషన్ కార్డుల ధరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్ర క్రియ అని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రజ లు మీసేవ కేంద్రాలకు చేరుకున్నారు.వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణను రద్దుచేసింది. దాంతో అ ప్పటి నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇటీవల ప్రభుత్వ నిర్ణయం ఎంతో ఊరటనిచ్చింది. కొత్త రేషన్ కార్డులపై పౌరసరఫరాల శాఖ జారీచేసిన ఆదేశాల మేరకు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు కొత్త రేషన్ కార్డుల ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభించడంతో బుధవా రం మీ సేవా కేంద్రాల్ల వద్ద జనం కిక్కిరిసిపోయా యి. కొన్ని రోజులుగా పౌరసరఫరాల శాఖ నుంచి డైరెక్టర్,మీసేవ కు రాసిన లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్మాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది. ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

# కులగణనకు మరో అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.

# ఏకగ్రీవమైన చోట నోటాకు నో

హైదరాబాద్,ఫిబ్రవరి12ప్రజావినికిడి:

రాష్ట్రంలో జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవమైన చోట 'నోటా'తో ఎన్నిక నిర్వహించాలనే ప్రతిపా దన ఈసారి అమలులోకి రావడం లేదని తెలు స్తోంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నోటాను ఒ క కల్పిత అభ్యర్థిగా పెట్టాలని రాష్ట్ర ఎన్నికల సం ఘం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వ హించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి, ఎంఐఎం, వామపక్షాలు, టిడిపి, జనసేన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ తరహా విధానం ఇప్పటికే పలు రాష్ట్రాలు పాటిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఈ విధానం అమలు చేయడంపై పార్టీల అభిప్రాయాలను ఎన్నికల సంఘం సేకరించింది. ఈ అంశంపై ప్రధాన పా ర్టీలు నోటాను అభ్యర్థిగా చేర్చాలని మద్దతు తెలు పగా, కొన్ని పార్టీలు వ్యతిరేకించాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవా న్ని అడ్డుకునేందుకు నోటాను కల్పిత అభ్యర్థిగా చేర్చడమే ఉత్తమం అని పార్టీలు తమ అభిప్రా యాన్ని తెలిపాయి. ఈ అంశం ఇంకా చర్చల ద శలోనే ఉండటంతో ఈ సారి ఎన్నికల్లో ఏకగ్రీవ మైన స్థానాల్లో నోటాతో ఎన్నిక నిర్వహించడం సాధ్యం కాదనే అభిప్రా యాలు వ్యక్తమయ యాయి. ఈ సమావేశంలో నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యతి రేకించింది. ఏకగ్రీవమైన చోట ఎన్నిక నిర్వహిం చడం ఖర్చుతో కూడిన అంశం అని అభిప్రాయ పడింది. ఒకరి కంటే ఎ క్కువ అభ్యర్థులు పోటీ లో ఉంటే నోటాతో ఎన్నిక నిర్వహించాలని సూ చించింది. ఈ అంశంపై బిఆర్ఎస్ స్పందిస్తూ ఏకగ్రీవ ఎన్నిక కోసం బెదిరింపులు, బలప్రదర్శ న చేసే అవకాశం ఉందని, నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని సమర్థించింది. ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి నిర్ణయానికి అధికారం లేదని పంచాయతీ ఎన్నికల నిర్ణయం ప్రభుత్వమే తీసు కోవాలని ఎస్ఇసి పేర్కొంది.

## రేషన్‌కార్డుల రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసేందుకు ప్రజలు ఎదురుచూ స్తున్నారు. ప్రజావాణిలో, కులగణనసందర్భంగా, ప్ర జా పాలన కార్యక్రమాల్లో కొత్త రేషన్ కార్డుల కో సం వేలాది మంది పేదలు దరఖాస్తులు చేసుకున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా రేషన్ కా ర్డులు కలిగిఉన్న కుటుంబాలు వారి రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు నోచుకోలేకపోయారు. దాంతో ప్రజానీకం కొత్త రేషన్ కార్డుల కోసం, ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల్లో మార్పుల కోసం మీసేవ కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో 2016 సంవత్సరం నుంచి రేషన్ కార్డులు కలిగి ఉన్న కుటుంబాల సభ్యులకు పుట్టిన పిల్లల వివరాలు చేర్చే అవకాశం లేకుండా పోయింది. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 18లక్షల రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులు జరగాల్సి ఉంది. ఇదిలా ఉండగా ప్రజావాణిలో, కులగణన సందర్భంగా, ప్రజా పాలన కార్యక్రమాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తు చేసుకున్న వారు తిరిగి మీ సేవ కేంద్రాల్లో చేయాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

# నేడు పార్లమెంట్‌కు కొత్త ఐటి బిల్లు

**కొత్తగా టాక్స్ ఇయర్ చేరిక అసెస్‌మెంట్ ఇయర్ తొలగింపు మరింత సరళంగా , సంక్షిప్తంగా, స్పష్టంగా ఉండనున్న కొత్త చట్టం డిజిటల్ గవర్నెన్స్, ఆధునిక విధానాలకు చోటు ఉద్యోగుల స్టాక్ ఆప్షన్స్, పన్ను వ్యవస్థపై స్పష్టత స్వతంత్రంగా కొత్త పథకాలు అమలు చేసే అధికారం కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుకు దఖలు**

న్యూఢిల్లీ:ఫిబ్రవరి12ప్రజావినికిడి:ప్రభుత్వం నేడు పార్లమెంటులో కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ కొత్త బిల్లు 622 పేజీలలో 536 విభాగాలు, 23 అధ్యాయాలు, 16 షెడ్యూళ్లతో ఉంటుంది. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో వస్తోంది. కొత్త బిల్లులో 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాన్ని తొలగించి, 'టాక్స్ ఇయర్'ను తీసుకొస్తున్నారు. 1961 నాటి పాత చట్టంలో 298 సెక్షన్లు ఉండగా, ఇ ప్పుడు అవి 536కి పెరిగాయి. షెడ్యూల్‌ల సం ఖ్యను ప్రస్తుత 14 నుండి 16కి పెంచారు. కానీ అధ్యాయాల సంఖ్యను 23 వద్ద స్థిరంగా కొనసాగించారు. అయితే 622 పేజీలలో కొత్త బిల్లు మునుపటి కంటే మరిం త సంక్షిప్తంగా,స్పష్టంగా ఉంది. కొత్త చట్టంలో డిజిటల్ గవర్నెన్స్, ఆధునిక విధానాలను స్వీకరించారు. స్టాక్ మార్కెట్, ఉద్యోగుల స్టాక్ ఆప్షన్స్ (ఇఎస్ఒపిలు)పై పన్ను వ్యవస్థపై స్పష్టత




ఉంటుంది. గతంలో ఆదాయపు పన్ను శాఖ ఏదై నా పన్ను పథకం, విధానపరమైన విషయాలు, అనుమతి నియమాలకు పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉండేది. ఇప్పుడు, కేంద్ర ప్రత్యక్ష ప న్నుల బోర్డు (సిబిడిటి)కి కొత్త పథకాలను స్వతంత్రంగా అమలు చేసే అధికారం ఇచ్చారు ఇది కొత్త పన్ను నియమాలను అమలు చేయడానికి పట్టే సమయాన్ని తగ్గిస్తుంది. పన్ను పరిపాలనను మ రింత సమర్థవంతం చేస్తుంది.

## సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి12ప్రజావినికిడి:

ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## బడ్జెట్‌పై మంత్రులు, అధికారులతో బాబు సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించినట్టు తెలుస్తోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుకు ఈ ఏడాది నుంచే శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కార్‌కు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.

## మోదీ 'క్లోజ్ ఫ్రెండ్' మనవాళ్లను బానిసల్లా చూస్తున్నాడు: ఖర్గే

హైదరాబాద్,ఫిబ్రవరి12ప్రజావినికిడి:అక్రమ వలసదారుల పేరిట అనేకమంది భారతీయులను అమెరికా ప్రభుత్వం సైనిక విమానంలో తిప్పిపంపడంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనకు 'క్లోజ్ ఫ్రెండ్' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పుకుంటున్నారని, కానీ మోదీ 'క్లోజ్ ఫ్రెండ్' మనవాళ్లను బానిసల్లా చూస్తున్నాడని విమర్శించారు. అమెరికా నుంచి తిప్పి పంపిస్తున్న వారి పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్నారని, అలాంటి వారిని తీసుకువచ్చేందుకు భారత్ సొంత విమానం ఏర్పాటు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. అమెరికా పర్యటనకు వెళ్లిన మోదీ ఈ అంశంపై ట్రంప్ తో మాట్లాడాలని అన్నారు. అమెరికా మనకు మిత్ర దేశం... నేను ఏ అంశాన్నయినా పరిష్కరించగలను అని చెప్పుకుంటున్న మోదీ... ఇప్పుడీ అంశాన్ని పరిష్కరించాలని సూచించారు. మోదీ మాట ట్రంప్ వినేట్టయితే మనవాళ్లను ప్రయాణికుల విమానంలో కాకుండా ఇలా రవాణా విమానంలో ఎందుకు పంపించారని ఖర్గే ప్రశ్నించారు.

## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## బిసిలకు సిఎం క్షమాపణ చెప్పాలి

### కులగణన తప్పనిరాష్ట్ర ప్రభుత్వంఅంగీకరించడంహర్షణీయం

### :బిఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్‌కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి12ప్రజావినికిడి:కాంగ్రెస్ సర్కారు చేసిన కులగణన సర్వే తప్పుల తడక అని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఒప్పుకోవడాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా స్వాగతించారు. అయితే బిసిల జనాభాను తగ్గించి వెనకబడిన వర్గాల ప్రజలను తీవ్ర మానసిక వేదనకు గురిచేసినందుకు సిఎం రాష్ట్రంలోని బిసిలందరికీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసమగ్రంగా చేసిన సర్వేపై బిఆర్ఎస్‌తోపాటు..బిసి సంఘాలు ముక్తకంఠంతో అభ్యంతరం వ్యక్తం చేసినా వినకుండా.. కాంగ్రెస్ అసంపూర్తి లెక్కల ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం ముమ్మాటికీ తప్పేనని అంగీకరించాలన్నారు.రెండోసారి సర్వేనైనా సమగ్రంగా చేయడంతోపా టు.. బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన త రువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశా రు. కేవలం తూతూమంత్రంగా తీర్మానం చేసి.. బిసి రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుందామంటే మాత్రం బిఆర్ఎస్ తోపాటు..బిసి సంఘాలు ఎట్టిపరిస్థితుల్లో అం గీకరించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన మాటను సంపూర్ణంగా నిలబెట్టుకునే వరకూ కాంగ్రె స్‌ని రాష్ట్రంలోని బిసిలెవరూ నమ్మే పరిస్థితిలో లేరనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుపెట్టుకుంటే మంచిదని సూచించారు.

## హామీల అమలుకు ఆటో డ్రైవర్స్ సంఘాల డిమాండ్

హైదరాబాద్,ఫిబ్రవరి12ప్రజావినికిడి:

డిమాండ్ల సాధన కోసం ఆటోడ్రైవర్లు పోరాటాలకు సమాయత్తమవుతున్నారు. ఇదివరకే తెలంగాణ ఆటో డ్రైవర్ల సంఘం సమ్మెకు పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, లేదంటే ప్రభుత్వానికి తమ నిరసన సెగ తప్పదని ఆటో డ్రైవర్ల సంఘాలు హెచ్చరించాయి. తెలంగాణ ఆటోడ్రైవర్ల జెఎసి కన్వీనర్ వెంకటేశం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. అందుకు నిరసనగా ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని,24న అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి మద్దతు కోరతామని తెలిపారు. ఇదివరకే నాలుగు నెలల క్రితం తాము సమ్మెకు పిలుపునిచ్చామని, అప్పుడు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తమని ఇంటికి పిలిచి చర్చలు జరిపి, ఇపుడు పట్టించుకోవడం లేదన్నారు. రానున్న తెలంగాణ బడ్జెట్ లో ఆటో కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు విడుదల చేయాలన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు నెలకు రూ.12 వేలు ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 13 ఫిబ్రవరి 2025



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి..

### క్రీడాకారులకు స్పోర్ట్స్ జర్సీలు పంపిణీ..

ప్రజావినికిడి,(రంగారెడ్డి):



విద్యార్థులు చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లానర్సింహరెడ్డి సూచించారు.కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షలత ఆధ్వర్యంలో నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం లో ఆర్కేపురం లో నిర్వహించిన తెలంగాణ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు బుధవారం నర్సింహరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందన్నారు.జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తాచాటాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మా ఆలయాల అభివృద్ధికి..నిధులివ్వండి..

### డీకే అరుణమ్మ..



ప్రజావినికిడి,(షాద్ నగర్):

ఢిల్లీలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డి కే అరుణ బిజీ,బిజీబుధవారం కేంద్ర సాంస్కృతిక అలాగే పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో కీలక భేటీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ లోని ఐదవశక్తి పీఠం జోగులాంబ టెంపుల్ తో పాటు కురుమూర్తి, మన్నెంకొండ,మల్దకల్ తిమ్మప్ప దేవాలయాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం కింద నిధులు ఇవ్వాలని వినతిపత్రం అందజేసిన ఎంపీ.డి.కే అరుణ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గంజేంద్రసింగ్ షెకావత్..

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఫరూఖ్ నగర్ మండలం లో వివిధ గ్రామాలకు చెందిన 168 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు..

### మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి రంగయ్య,నరసింహారెడ్డి, రాజు చారి,హరికిరణ్, గ్రేటర్ హైదరాబాద్ బిసి మహిళా అధ్యక్షురాలు శ్యామల,లత, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్(ఏ) పోచమ్మ దేవి 9వ వార్షికోత్సవం మరియు నల్లగుట్ట శివాలయం 24వ శివ మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న:మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఇందిరానగర్ (ఏ)పోచమ్మ తల్లి 9వ వార్షికోత్సవం అలాగే నల్లగుట్ట శివాలయంలో 24వ శివ మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నల్లగుట్ట శివాలయంలో శివాధారణ చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.సుమారు 50 మంది శివ స్వాములు నల్లగుట్ట శివాలయం నుండి శ్రీశైలం వరకు కాలినడకన పాదయాత్రగా వెళ్ళడం చాలా సంతోషంగా ఉందన్నారు.శివ స్వాములు 41 రోజులు ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని కాలినడకన శ్రీశైలం బయలుదేరడం మంచి శుభపరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ,యాదగిరి, రమేష్,నారాయణ,మహేష్,సుధాకర్, దూదిమెట్లసోమేష్యాదవ్,యాదిలాల్, పెంటయ్య,కృష్ణారెడ్డి,సురేష్ రెడ్డి,శివ స్వాములు,భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

### ఎమ్మెల్యే కె.పి. వివేకానంద





ప్రజావినికిడి,(,కుత్బుల్లాపూర్):

ఎమ్మెల్యే వివేకానంద బుధవారం తన నివాసంలో తనను కలవడానికి వచ్చిన ప్రజలను తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వివేకానంద ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విని, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ముఖ్యంగా నీటి సరఫరా,నూతన సీసీ రోడ్లు,విద్యుత్, ఆరోగ్య పరిరక్షణ, పెన్షన్లు,రేషన్ కార్డులు తదితర అంశాలపై ప్రజలు ఆయనతో మాట్లాడారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రథమ లక్ష్యం. నాపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను.అని చెప్పారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు.అనంతరం నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు,సంక్షేమ సంఘం నాయకులు, అభిమానులు,తమ ఇంట్లో జరుపుకునే శుభకార్యాలకు ఇతర ప్రత్యేక కార్యక్రమాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే కి ఆహ్వాన పత్రాలు అందజేశారు.

## అన్ని ఉచితాలను రద్దు చేస్తూ విద్యా, వైద్యాలను ప్రజల సంపదగా ప్రకటించాలి..

### పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ...




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):

ఉచితాలపై సుప్రీంకోర్టు సీరియస్ సుప్రీంకోర్టు అభిప్రాయాలకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వాలు నడుచుకోవాలి.ఎన్నికలలో రాజకీయ పార్టీల వారు, ఉచితాలను ప్రకటించడాన్ని తప్పుబట్టిన సుప్రీం ధర్మాసనం. ఉచిత పథకాలతో లబ్ధిదారులను పరాన్నజీవులుగా మారుస్తున్నారన్న సుప్రీంకోర్టు.

ఇలా ఈ విధంగా మన సుప్రీం కోర్టు ప్రస్తుత రాజకీయ పార్టీల యొక్క,ఓటు బ్యాంకు రాజకీయాలపై జోక్యం చేసుకుంటూ తన విచారాన్ని వ్యక్తం చేసిందంటే, రాజకీయాలు ఎంతగా దిగజారిపోయాయో చెప్పనవసరం లేదు. ఇంతగా రాజకీయ పార్టీల వారు రాజ్యాధికారం కోసం, పెత్తనం కోసం, స్వార్థపూరితంగా, మోసపూరితంగా, కుట్రలు చేయడమనేది అత్యంత ప్రమాదకరమైన, హేయమైన చర్యగానే భావించాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి అభిప్రాయ పడుతున్నాడు. రాజ్యాధికారం కోసం,రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీయటమే లక్ష్యంగా,కొన్ని వర్గాల ప్రజలను ప్రలోభాలకు, భ్రమలకు,మాయకు గురిచేయడమనేది నిజంగా క్షమించరాని విషయంగానే పరిగణించాలి. ముఖ్యంగా టాక్స్ పేయర్స్ యొక్క స్వేచ్ఛ, స్వతంత్రము, హక్కులకు భంగకరంగా రాజకీయ పార్టీల వారు ప్రవర్తించడమనేది నిజంగా టాక్స్ ప్లేయర్స్ యొక్క వ్యక్తిత్వ హననమే అవుతుంది. వాస్తవానికి సమాజంలోని ప్రజలందరినీ ఒక కుటుంబంగా పరిగణించాలే తప్పా, ప్రజలను కులాల పరంగా, మతాలపరంగా విడగొట్టడమే ఒక లోపభూయిష్టమైన చర్య.


కావున అన్ని రాజకీయ పార్టీలవారు చేయవలసిన అతి ముఖ్యమైనది విద్యను, వైద్యాన్ని ప్రైవేటు వ్యక్తుల జోక్యం లేకుండా ప్రజలందరూ స్వేచ్ఛగా, స్వతంత్రంగా,వాటిని అనుభవించడం మరియు పని చేసుకుంటూ సుఖంగా, సంతోషంగా ఉండటం. కావున విద్యను, వైద్యాన్ని ప్రజల సంపదగా ప్రకటించకుండా ప్రజలకు ఎలాంటి ఉచితాలనుప్రకటించినా అవన్నీయును ప్రజలను సోంబేరులుగాను, పరాన్న జీవులుగాను మారుస్తాయే తప్ప, చైతన్యవంతులను చేయలేవని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి ప్రజల తరఫున మీడియా ముఖంగా ప్రస్తుత ప్రభుత్వాలను హెచ్చరిస్తూ,సూచన చేస్తున్నాడు.కావున ప్రజలకు కావలసినవి ఉపాధి అవకాశాలు, వనరులు ఉద్యోగ భద్రతలే తప్ప వ్యసనాలు, ఉచితాలు కావు అని గుర్తు చేస్తున్నాడు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి..

**నిరుద్యోగ,ఉద్యోగ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..**

**“నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి” బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి..**





ప్రజావినికిడి,(ఖమ్మం):

వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ బిజెపి బలపరిచిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి కి మద్దత్తుగా బుధవారం రోజు భూపాలపల్లి నియోజకవర్గంలో లింగంపల్లి ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,

బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేసి బిజెపి బలపరిచిన అభ్యర్థి సరోత్తం రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని దిషానిర్దేశం చేసారు.

తెలంగాణా ఉద్యమం తరువాత పదేళ్ళ బీఆర్ఎస్ పాలన లో నిరుద్యోగ యువతను ఉపాధ్యాయులను మోసం చేసిందని,అదేవిదంగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.ఈ రెండు పార్టీలు ఒక్కటేనని నిరుద్యోగ,ఉపాధ్యాయ వర్గాలను మోసం చేశారని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో 317 వెలువడిన సమయంలో ఉపాధ్యాయులకు బిజెపి అండగా నిలిచిందని తెలిపారు.అదేవిదంగా న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా విద్యా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకొనున్నాయని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సంవత్సరం బడ్జెట్ లో ఉపాధ్యాయ వర్గాల కోసం ఇన్కమ్ టాక్స్ ఎక్సంప్షన్ ఇచ్చిందని అన్నారు.నిరుద్యోగ ఉపాధ్యాయ వర్గాల అభివృద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమని,అందుకోసం అందరూ కష్టపడి పని చేసి బిజెపి బలపరిచిన అభ్యర్థిని7 గెలిపించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి కన్నం యుగేందర్ చందుపట్ల సత్యపాల్ రెడ్డి గారు రాష్ట్ర నాయకులు జన్నె మొగిలి గారు రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ రాయరాకుల మొగిలి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు జగ్గయ్య నాయకులు దుప్పటి భద్రయ్య దొంగల రాజేందర్ సుంకరి మనోహర్ రెడ్డి నారాయణరెడ్డి వివిధ మండల అధ్యక్షులు కన్వీనర్లు బండి శ్రీను నరహరిశెట్టి రామకృష్ణ విప్లవ కుమార్ రాజేందర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి నాయకులు మాచనవేన రవీందర్ విష్ణు యాదవ్ కానుగుల నాగరాజు రాకేష్ రెడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**ప్రజావినికిడి,**
**(శంషాబాద్):**



గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో బుధవారం రోజు ఉదయం మర్యాద పూర్వకంగా కలిసిన గౌరవ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై జరిగిన దాడిని ఖండించిన షాద్ నగర్ బ్రాహ్మణ సమాఖ్య....!



ప్రజావినికిడి,(షాద్ నగర్):బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రామ్ మందిర్ లో చిలుకూరు బాలాజీ గుడి పూజారి రంగరాజన్ మీద జరిగిన దాడిని ఖండిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావుతో పాటు షాద్ నగర్ టౌన్అధ్యక్షులు సుజీవన్ రాజశేఖర్ శర్మ వెంకట చారి సుకుమార్ కృష్ణమోహన్ వేణుగోపాల్ శ్రీకాంత్ వంగిపురం శ్రీనివాస్ గజేంద్ర ఉమా శంకర్ కిరణ్ కుమార్ శర్మ వెంకటరమణ సుదర్శన్ రావు సంతోష్ కుమార్ శర్మ సుదర్శన్ రావు వెంకటాచారి రాజగోపాల్ పూర్ణచంద్ర రావు శ్రీ హర్ష దివ్య సాయి పంతులుగారు కిరణ్ కుమార్ చార్యులు అలాగే మహిళా అధ్యక్షురాలు.సంయుక్త మాత శ్రీ జానకమ్మ వీణ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# చేగూరు శివారులో చిత్రమ్..!

## హైడ్రా కూల్చివేతలు ఓ వైపు అక్రమ నిర్మాణాలు మరోవైపు..

**రిక్రియేషన్ బఫర్ జోన్ లో యదేచ్ఛగా షెడ్లు..అక్రమ నిర్మాణాలు..**


**నిబంధనలు తుంగలో తొక్కి వాగు పక్కనే ప్రీకాస్ట్, గోదాం ల ఏర్పాటు..**

**హ్యాపీ ఎస్టేట్స్ చుట్టూ జరుగుతున్న లోగుట్టు అంతా ఇంతా కాదు..**

**తీగ లాగితే డొంక కదిలినట్లు వెలుగులోనికి వస్తున్న తతంగాలు..**

ప్రజావినికిడి,(నందిగామ):
ప్రభుత్వ నిబంధనలు, అధికారుల ఆంక్షలు అక్కడివారికి ఏమి పట్టవు...వారు చేయాలనుకున్న పని మాత్రం బహిరంగంగానే దర్జాగా చేసుకుపోవడం అలవాటు.. ఓవైపు అక్రమ నిర్మాణాలు కట్టడాలపై ప్రభుత్వం హైడ్రా తో కొరడా జులిపిస్తున్నా అదేమీ పట్టించుకోకుండా ఇక్కడ యదేచ్చగా ఓపెన్ స్పేస్ బఫర్ జోన్ తో పాటు రిక్రియేషన్ జోన్లో గోదాములు, షెడ్లు ఏర్పాటు అవుతూనే ఉన్నాయి. రహదారికి సమీపంలో వాగు పక్కలో ఇంత జరుగుతున్నా వారిని అడిగే నాథుడే లేకుండా పోయారు.

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగురు గ్రామ శివారులో అక్రమ నిర్మాణాలు,గోదాం ల ఏర్పాటు జోరుగా సాగుతుంది. రీక్రియేషనల్,ఓపెన్ స్పేస్ బఫర్ జోన్ లో దర్జాగా నిర్మాణాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చేగురు గ్రామ శివారులోని సర్వే నెంబరు 470,471, 472 లు హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ ప్రకారం క్లియర్ గా రీక్రియేషనల్,ఓపెన్ స్పేస్ యూజ్ జోన్ లో ఉన్నాయి.నిబంధనల ప్రకారం




ఇక్కడ ఎలాంటి తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదు.అయినా కొంతమంది స్థానికుల అండతో షెడ్ల ఏర్పాటు జరుగుతుందని సమాచారం. సర్వే నెంబరు 470,471, 472 లలో హ్యాపీ ఎస్టేట్స్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు.వెంచర్ చేసిన సర్వే నెంబర్లు సైతం ప్రస్తుతం రీక్రియేషనల్, ఓపెన్ స్పేస్ బఫర్ లోనే ఉన్నాయి.ఈ వెంచర్ కు ఆనుకుని వాగుకు పక్కనే కొత్తగా షెడ్ల నిర్మాణం కొనసాగుతుండటం గమనార్హం. రీక్రియేషనల్,ఓపెన్ స్పెస్ యూజ్ జోన్ లలో ఎలాంటి నిర్మాణాలయినా చేయడానికి వీలులేదు. ఇక్కడ కేవలం వినోదాలకు సంబంధించిన ఓపెన్ థియేటర్ లు,స్పోర్ట్స్, సర్కస్,జంతు, పక్షులకు సంబంధించిన నిర్మానాలు మాత్రమే ఉండాలి..కానీ అడ్డగోలుగా షెడ్లు, గోదాములు ఏర్పాటు చేసి చిన్న చిన్న పరిశ్రమలకు అద్దెకు ఇస్తున్నారు.ఈ హ్యాపీ హెూమ్స్ చుట్టూ మరో ఆసక్తి కరమైన తతంగం నడుస్తున్నట్లు తెలుస్తుంది.లావూని భూముల పోజీషన్ చూపుతూ ధరణి పుణ్యమా అని ఎప్పుడో అమ్మిన పొలాలకు సంబంధించిన పట్టా రికార్డులను అంటగడదుతూ సొమ్ముచేసుకుంటున్న విషయాలు చాలానే ఉన్నట్లు సమాచారం. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు అధికారులు చర్యలకు ఉపక్రమిస్తే మరిన్ని విషయాలు బయటపడే అవకాశం లేకపోలేదు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన.

## నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్ వారు 30సం/గా అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్టేషన్ అదేవిధంగా పర్మిషన్ కొరకు వారు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రోహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా బుధవారం రాష్ట్ర సమాచార,రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రోహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# పంచాయతీ కార్యదర్శి పై కలెక్టర్ కు ఫిర్యాదు..

**చౌదర్ గూడ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్..**

**అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ..**

**కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్...**



మాట్లాడుతున్న తాళ్ల శ్రీనివాస్ గౌడ్..

ప్రజావినికిడి,(శంషాబాద్):
మండల పంచాయతీ కార్యదర్శి,చౌదర్ గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి పై ఆ గ్రామ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కారణంగా వాటిని ఆపాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ కు ఫిర్యాదు చేసినా ఆయన పట్టించుకోలేదు.దీంతో మండల పంచాయతీ కార్యదర్శి ఎం.ఉషా కిరణ్ రెడ్డి కి ఫిర్యాదు చేసిన ఫిర్యాదును బుట్ట దాఖలు చేసింది. దీంతో ఆయన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ,గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పాలన కొనసాగిన కాలం కన్నా అధికారుల పాలనలో సంవత్సర కాలంగా అక్రమ నిర్మాణాలు గ్రామ రెవెన్యూ పరిధిలో విచ్చలవిడిగా పెరిగాయని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల మంచినీటి చెరువులు,కాలువలు కలుషితం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామంలో అక్రమ నిర్మాణదారుల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతూ అభివృద్ధికి పేరుతో గ్రామాన్ని ప్రజలను ఎంపీవో,కార్యదర్శి తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.వారు అవినీతికి పాల్పడకపోతే 111 జీవో పరిధిలో ఉన్న చౌదర్ గూడ లో ఇన్ని నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. అనుమతి లేని నిర్మాణాలు ఆపమంటే రాజకీయ నాయకుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, ఎంపిఓ అభివృద్ధి పేరుతో గ్రామాన్ని విధ్వంసం చేస్తూ దోచుకుంటున్నారని తెలిపారు.నాయకులు చెబితే చర్యలు చేసుకోరా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు వెంటనే ఆపించాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మరింత ముందుకు వెళ్లి చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని అన్నారు.

# ముగిసిన నిడదవెల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్..

## బహుమతులు అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి...

**విన్నర్ టీం:కేశంపేట టీం..**

**రన్నర్ టీం : బోదునంపల్లి టీం**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
మన జాతీయ క్రీడా హాకీ అయినప్పటికీ, భారతదేశంలో క్రికెట్ ఆటకు ఉన్నంత మక్కువ అంతా ఇంకా కాదు.చాలామంది యువత మన ఇండియన్ క్రికెటర్లకు ప్రాణమిచ్చే అభిమానులుగా ఉంటారని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం నిడదవెల్లి గ్రామంలో నిడదవెల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి క్రికెట్ పోటీలలో గెలుపొందిన కేశంపేట టీంకు, రన్నర్ ఆఫ్ గా నిలిచిన బొదునంపల్లి టీంకు బహుమతులు అందజేశారు.క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ మనదేశంలో జాతీయ క్రీడ కన్నా కూడా ఎక్కువ మంది అభిమానులు కలిగిన ఏకైక క్రీడా క్రికెట్ అంటూ,పట్టుదలగా ప్రాక్టీస్ చేసి ఏదైనా సాధ్యమే,మండల స్థాయి నుండి క్రీడాకారులు జాతీయ స్థాయి వరకు ఎదగాలని, క్రీడాకారులకు ఎల్లప్పుడూ, తన ప్రోత్సాహం ఉంటుందని,కృషి పట్టుదల ఉంటే క్రికెట్ క్రీడలో అద్భుతంగా రాణించవచ్చని,మంచి టెక్నిక్ కలిగిన ఆట క్రికెట్ అని అన్నారు. యువత నిరంతరం సాధన చేస్తూ ఉంటే క్రికెట్ ఆటలో అద్భుతాలు సృష్టించవచ్చని,మంచి ఆటగాలుగా రాణించి తమ కుటుంబానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపిపి సురేందర్,నిడదవెల్లి మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య,
పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బుజ్జి రాంచందర్ నాయక్,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కీ"శే " ఆకుల రుక్మమ శ్రీరాములు జ్ఞాపకర్థం వారి వారసులు ఆకులవెంకటేష్ , శ్రీశైలం నిర్వహించారు. వారితో పాటు ఆర్గనైజర్స్ ఫైజాన్, వెంకటేష్, మహేష్, భారత్ శివ, రామాంజన్ రెడ్డి, మరియు బీఆర్ఎస్ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం హుడా కాలనీ ఫేజ్-2 లో శ్రీ శ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా,ఘనంగా చండీ హెూమం..

ప్రజావినికిడి,(వనస్థలిపురం): హుడా కాలనీ ఫేజ్ -2 లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో





బుధవారం నాడు పౌర్ణమి పురస్కరించుకొని శ్రీమాన్ శ్రీ వెంకటరమణ చార్యులు నేతృత్వంలో చండీ హెూమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.హెూమం అనంతరం అమ్మవారికి కట్టించిన చీరలను వేలంపాట ద్వారా మహిళా భక్తులు దక్కించుకున్నారు. భక్తులందరికీ అన్నదాన ప్రసాదాన్ని అందించారు. అన్నదాత గుర్రం లావణ్య-చక్రపాణి-సౌమ్య-యశ్వంత్ దంపతులు,కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హుడా కాలనీ ఫేజ్ -2 కాలనీ అధ్యక్షులు గాండ్ల ఆనందరాజ్, కాలనీ సెక్రటరీ సతీష్ కుమార్,ఆలయ ప్రెసిడెంట్ రాములు, ఆలయ సెక్రటరీ ఏం.శ్రీనివాసరావు,దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,ప్రతినెలా చండీ హెూమం,ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందిస్తామని తెలిపారు.అలాగే, వనస్థలిపురం,హుడా కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో, సిరి సంపదలతో వర్ధిల్లాలని అయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జి.లత, కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దు..!

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**168 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే**

**రూ. 1కోటి 68 లక్షల 19,489 చెక్కులు..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రోజున ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశం మందిరంలో ఫరూఖ్ నగర్ మండలానికి సంబదించిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ 168 లబ్ధిదారులకు రూ 1కోటి 68లక్షల,19,488 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందని అన్నారు.ఇంకా రానివారికి ఎటువంటి సందేహాలు అవసరం లేదని త్వరలో మిగిలిన వారికీ కూడా అందించడం జరుగుతుందని అన్నారు.ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగా ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పార్ట సారథి,డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ సింగ్,ఎంపీడీఓ బన్సిలాల్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూర్ బస్వ%శీ%, మధురపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి,అందే మోహన్, శ్రీనివాస్, జ్యమద్ ఖాన్, జంగారి రవి,నెహ్రూ నాయక్ అధికారులు, నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# 93లక్షల గృహాలకు డిజిటల్ కనెక్టివిటీ



ఫిబ్రవరి12ప్రజావినికిడి: రాష్ట్రంలోని 93 లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి తీసుకురానున్నట్టు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించినట్టు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందానికి వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద డిజిటలైజేషన్ చేపట్టిన నాలుగు గ్రామాలను ఈ బృందం సందర్శించి తమ అనుభవాలను మంత్రితో పంచుకుంది. హాజిపల్లి (రంగారెడ్డి జిల్లా), మద్దూర్ (నారాయణ్ పేట),సంగుపేట (సంగారెడ్డి), అడవి శ్రీరాంపూర్ (పెద్దపల్లి) గ్రామాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ వల్ల స్థానికులకు కలిగిన ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్టు వైజంతీ దేశాయ్, కింబర్లీ జాన్స్ ఆధ్వర్యంలోని ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందం వెల్లడించింది. మరో మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కనెక్టివిటీ విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు శ్రీధర్ బాబు వారికి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 32 వేల కిమీ పొడవున ఫైబర్ ఆప్టిక్ కేబుల్ ను ఏర్పాటు చేసినట్టు వివరించారు. సమావేశంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ఇషిరా మెహతా, అరుణ్ శర్మ, స్యూ సంజ్ ఎంగ్ పాల్గొన్నారు.

## జగన్ హయాంలో ఇళ్ల స్థలాల కేటాయింపులపై విచారణ

### 15లోగా అధికారులకు నివేదిక అందించేలా సర్వే

అమరావతిఫిబ్రవరి12ప్రజావినికిడి:

గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న కూటమి ప్రభుత్వం.. విచారణ తప్పదని హెచ్చరిస్తోన్న విషయం విదితమే.. అయితే, వైసీపీ హయాంలో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలకు అనుమతులు పొందిన లబ్ధిదారుల్లో అర్హులు, అనర్హులు విషయంలో లెక్కలు తేల్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్ల స్థలాలు, పట్టాలు పొందిన లబ్ధిదారులపై పునర్విచారణ జరపాలని నిర్ణయం తీసుకుంది.. దీనికోసం ఈ నెల 10వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల జాబితాలో అనర్హులుంటే వారిని గుర్తించాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి.. ఇక, ఈ సమాచారాన్ని నమోదు చేసేందుకు రెవెన్యూశాఖ ప్రత్యేక మొబైల్ యాప్ ను సిద్ధం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప÷–లోడ్ చేయాల్సి ఉంటుంది. పునర్విచారణ ప్రక్రియను ఆయా మండలాల్లో స్థానిక తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయరు, వీఆర్వో సభ్యులుగా ఉంటారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసి.. ఈ నెల 15వ తేదీలోగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలంటూ 26 జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు సీసీఎల్ఏ జయలక్ష్మి.. దీంతో, వైసీపీ.. తమ పార్టీ వారికి అక్రమంగా కట్టబెట్టిన వ్యవహారం బయటపడుతుందిన కూటమి నేతలు చెబుతున్నారు..

-------------

## విజయవాడ సితార గ్రౌండ్స్ ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాదం

### దగ్ధమైన పలు వ్యాపార స్టాళ్లు




విజయవాడఫిబ్రవరి12ప్రజావినికిడి:: విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో.. అవి సైతం పేలాయి. ఈ ప్రమాదంతో ఈ ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం ఘటనపై విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎన్ఎస్వీకే దుర్గారావుకు ఫోన్ చేసి హో మంత్రి అనిత ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా? అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే మంటలు వ్యాపించాయని.. అయితే వాటిని అదుపులోకి తీసుకు వచ్చామని హోం మంత్రి అనితకు ఆయన వివరించారు.

# ప్రాక్టీస్ చేయని తులసిబాబుకు 48 లక్షల చెల్లింపులు

### విచారణకు ఎసిబికి లేఖ రాస్తామన్న ఉపసభాపతి



గుంటూరుఎఫిబ్రవరి12ప్రజావినికిడి:: న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయని కామేపల్లి తులసిబాబును సీఐడీ కేసుల్లో లీగల్ అసిస్టెంట్‌గా నియమించి రూ.48లక్షలు చెల్లించడం సంచలనంగా మారింది. దీనిపై విచారణ కోసం ఏసీబీకి లేఖ రాయనున్నట్టు ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తెలిపారు. తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసుకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట 164 స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు ఆయన బుధవారం గుంటూరు జిల్లా జైలుకు వచ్చారు. కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఉన్న తులసిబాబును 2020 అక్టోబరు 6న లీగల్ అసిస్టెంట్‌గా నియమించారని, వాస్తవానికి తులసిబాబు 2021 అక్టోబర్‌లో ఏపీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారని రఘురామ తెలిపారు. ఎన్‌రోల్ అయిన మూడు నెలల్లోనే 12 కేసుల్లో సహకరించినందుకు తులసిబాబుకు సీఐడీ రూ.48 లక్షల ఫీజు చెల్లించిందని రఘురామ పేర్కొన్నారు. ఇది తులసిబాబుకు, సీఐడీ మాజీ ఛీఫ్ సునీల్ కుమార్‌కు మధ్య సాన్నిహిత్యాన్ని తెలియజేస్తోందన్నారు. హైకోర్టులోని 12 సీఐడీ కేసుల ట్రయల్ కోసం నియమిస్తున్నట్లు పేర్కొన్నారని, వాస్తవానికి సీఐడీ క్రిమినల్ కేసుల విషయంలో హైకోర్టులో ట్రయల్ ఉండదన్నారు. హైకోర్టులో సీఐడీ కేసుల ట్రయల్ కోసం ప్రభుత్వం నుంచి రూ.కోటి తీసుకొని అవినీతికి పాల్పడ్డారన్న రఘురామ.. దీనిపై విచారణ జరపాలని ఏసీబీని లేఖ ద్వారా కోరనున్నట్లు తెలిపారు.





# సనాతనధర్మ పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్

### కేరళలో అగస్త్యమహర్షి ఆలయ సందర్శన

కొచ్చిఫిబ్రవరి12ప్రజావినికిడి:
తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాద్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కల్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కల్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కల్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాలయంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

# బడ్జెట్‌పై మంత్రులు, అధికారులతో బాబు సమీక్ష

### ఈ ఏడాది నుంచే సూపర్ సిక్స్ అమలుకు కసరత్తు



అమరావతి,ఫిబ్రవరి12ప్రజావినికిడి:
వార్షిక బడ్జెట్‌పై ఇఎం చంద్రబాబు కసరత్తు మొదలు పెట్టారు. ఆయా శృఖలకు కేటాయింపులు, ఆదాయం, వ్యయాలపై మదింపు చేపట్టారు. ఈనెల 28న ఉభయ సభల్లో 2025–26 వార్షిక బ్జడెట్ ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండటంతో వార్షిక బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్షించారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించినట్టు తెలుస్తోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుకు ఈ ఏడాది నుంచే శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కార్‌కు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.

# హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్,మాజీ కార్పొరేటర్లు..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ సుజై కమర్షియల్ కాంప్లెక్స (డిమార్ట్ పక్కన) పవన్ కుమార్ కంటిమహంతి, సుధీర్ భరద్వాజ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్" ను బుధవారం మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రఘువేంద్ర రావు, కోలన్ వీరేందర్ రెడ్డి, ఆగం పాండు తో కలిసి ప్రారంభించారు.అనంతరం హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ యజమానులు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ కాకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా వినూత్నంగా ఆలోచించి వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని కోరారు. అదేవిధంగా హ్యాపీ హంపిస్ ప్లే జోన్ నియోజకవర్గంలో మంచి అభివృద్ధిని సాధించి మరిన్ని బ్రాంచ్లను ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ,హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ లో ప్లే స్టేషన్ పిఎస్–5, కిడ్స్ ప్లే జోన్,వర్చువల్ రియాలిటీ,బర్త్ డే పార్టీస్,ఫుడ్ కోట్స్ పిల్లల అభిరుచులకు తగ్గట్టు ఇక్కడ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ యాజమాన్య కుటుంబ సభ్యులు పవన్ కుమార్.కేటి,సుధీర్ భరద్వాజ్,సృజన, బంధువులు స్నేహితులు నిజాంపేట్ అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు,పి.రాంబాబు, సిహెచ్ లింగయ్య, యువ నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రతిసారి తగ్గను..

## నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు: విష్వక్సేన్



'లైలా' ప్రీరిలీజ్ ఈవెంట్ లో కమెడియన్ పృథ్వీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీని టార్గెట్ చేసేలా పరోక్షంగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా హీరో విష్వక్సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి స్పందిస్తూ అలా జరిగినందుకు క్షమాపణ చెప్పారు. అయినా సోషల్ మీడియాలో 'బాయ్ కాట్ లైలా' హ్యాష్ ట్యాగ్ ను ట్రెండ్ చేస్తుండటంతో విష్వక్సేన్ మారోసారి స్పందించారు. 'నేను ప్రతిసారి తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్ లో జరిగిన దానికి క్షమాపణలు చెప్పాను. ఎక్కువగా ఆలోచించవద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెపుతున్నా. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్సేన్ ట్వీట్ చేశారు.

# విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' పవర్‌ఫుల్ టీజర్ !

టాలీవుడ్ రౌడీబాయ్ విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో 'వీడీ 12' వర్కింగ్ టైటిల్ తో రూపుదిద్దుకుంటున్న కొత్త చిత్రం టీజర్ తాజాగా విడుదలైంది. అలాగే మేకర్స్ ఈ మూవీ టైటిల్ ను కూడా రివీల్ చేశారు. ఈ చిత్రానికి 'కింగ్‌డమ్' అనే పవర్‌ఫుల్ టైటిల్ ను ఖరారు చేశారు. ఇక టీజర్ కు ఎన్టీఆర్ వాయిస్ ఇచ్చిన విషయం తెలిసిందే. తారక్ వాయిస్ తో తాజాగా విడుదలైన టీజర్ మరింత పవర్‌ఫుల్‌గా కనిపించింది. విజయ్ లుక్ కూడా డిఫరెంట్‌గా ఉంది. ఆయన యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తానికి ఈ టీజర్ తో మేకర్స్ సినిమాపై అంచనాలు పెంచేశారు. జెర్సీ వంటి సూపర్ హిట్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ కూడా సమ్‌థింగ్ స్పెషల్‌గా తెరకెక్కినట్లు టీజర్ చూస్తూంటే తెలుస్తోంది. ఇక తమిళ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్న కింగ్‌డమ్ సినిమా ఈ వేసవి కానుకగా మే 30న వరల్డ్‌వైడ్ గా విడుదల కానుంది.





# నాన్నతో అకిరా.. కిర్రాక్ లుక్!


పవన్ కళ్యాణ్ తనయుడు అకిరా నందన్ ఎప్పుడూ మీడియాకు దూరంగా ఉండే వ్యక్తి. కానీ ఎప్పుడైనా తన తండ్రి పవన్ కళ్యాణ్ తో కలిసి కనిపిస్తే, ఆ ఫోటోలు, వీడియోలు వెంటనే వైరల్ అవుతాయి. ఇటీవల ఏపీ ఎన్నికల అనంతరం అకిరా ఎక్కువగా పవన్ తో కలిసి కనిపిస్తున్నాడు. జనసేన విజయంతో అకిరా తన తండ్రితో మరింత క్లోజ్ అయినట్లు అనిపిస్తోంది. తాజాగా పవన్ కళ్యాణ్ దక్షిణాది పర్యటనలో అకిరా కూడా ఆయనతో పాటు వెళ్లాడు. ఈ సందర్భంగా ఆలయ దర్శనాల సమయంలో అకిరా తండ్రితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించాడు. తాజాగా కేరళలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఫోటోలు బయటకు వచ్చాయి. ఈ పూజల సమయంలో పవన్ కుమారుడు అకిరా కూడా తన తండ్రితోపాటు ఉన్నాడు. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా ఈ యాత్ర చేపడతానని ప్రకటించిన విషయం తెలిసిందే. అకిరా కూడా తండ్రికి తోడుగా మౌనంగా పూజలు నిర్వహించడం పవన్ అభిమానులను ఆనందింపజేసింది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ సారి అకిరా లుక్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. గడ్డం పెంచి, ఒప్పుగా స్టైలిష్‌గా తయారైన అకిరా తెల్లటి కుర్తా, ట్రెడిషనల్ లుక్‌లో కనిపించాడు. పవన్ ఫ్యాన్స్ ఆయన్ను చూస్తే తండ్రికి తగ్గ కొడుకు అని అనిపిస్తోంది. అకిరా మునుపటి ఫోటోలతో పోలిస్తే ఇప్పుడు మరింత మ్యాచ్యూర్డ్ లుక్ లో ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం పవన్ తో ఎక్కువగా కనిపిస్తున్న అకిరా త్వరలో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తాడా అనే చర్చలు కూడా సాగుతున్నాయి. అకిరా సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తాడా అనే విషయంలో తల్లి రేణు దేశాయ్ సరైన క్లారిటీ అయితే ఇవ్వలేదు. అతనికి సంగీతం ఇష్టమని, హీరోగా రావడం రాకపోవడం ఇప్పుడే తేల్చలేని విషయమని డౌట్స్ క్రియేట్ చేశారు. ఇక ఆమె అలా వ్యాఖ్యానించినప్పటికీ, అకిరా లేటెస్ట్ లుక్ చూసిన తర్వాత ఫ్యాన్స్ మాత్రం మరోలా ఆలోచిస్తున్నారు.

# వినూత్నంగా తన పెళ్లి డేట్, ప్లేస్ ను ప్రకటించిన 'పుష్ప' నటుడు

'పుష్ప' మూవీతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారారు డాలీ ధనుంజయ్. ఈ సినిమాలో జాలిరెడ్డిగా నటించి తన విలనిజంతో ఆకట్టుకున్నారు. అయితే, ఇటీవల తాను ప్రేమించిన ధన్యత అనే అమ్మాయితో ధనుంజయ్‌కి నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. గతేడాది నవంబరులో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట ఇప్పుడు పెళ్లిపీటలు ఎక్కేందుకు సిద్ధమైంది. అయితే, తన పెళ్లి డేట్, ప్లేస్ ను ధనుంజన్ ఇన్‌స్టా వేదికగా వినూత్నంగా ప్రకటించారు. తాను క్లాప్ కొట్టే బోర్డుతో కనిపించగా... తన భార్య డాక్టర్ గా స్టెతస్కోప్ పట్టుకుని ఉన్న ఫొటోలను షేర్ చేశారు. అలాగే తమ వివాహం మైసూర్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరగబోతున్నట్లు తెలిపారు. చిన్నప్పటి నుంచి చదువుకున్న ఊరు కావడంతో అక్కడే పెళ్లి చేసుకోవాలని ధనుంజయ్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ జంటకు ఫిబ్రవరి 15, 16 తేదీల్లో పెళ్లి జరగనుంది. ఈ విషయాన్ని నటుడు తన ఇన్‌స్టా పోస్టులో పేర్కొన్నారు. కాగా, చిత్రదుర్గ ప్రాంతానికి చెందిన ధన్యత వైద్యురాలు. ఈ ఇద్దరికీ చాలా కాలంగా పరిచయం ఉంది. అది కాస్త ప్రేమగా మారడంతో ఇప్పుడు పెళ్లిబంధంలోకి అడుగుపెడుతున్నారు.



# కాక పుట్టించే బ్యూటీ క్రేజీ ఛాన్సులకు దూరంగా!



యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీతో యువతకి బాగా రీచ్ అయింది. 'లవ్ టుడే' తమిళ అనువాద చిత్రమైనా సక్సెస్ ఆమెకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. దీంతో తెలుగులో మంచి కెరీర్ ఉంటుందని అంతా భావించారు. కానీ అమ్మడి కెరీర్ మాత్రం అలా సాగడం లేదు. 'లవ్ టుడే' తర్వాత తెలుగులో ఓ సినిమాకి సైన్ చేసింది. దిల్ రాజు తమ్ముడు కుమారుడు అశిష్ రెడ్డి హీరోగా మొదలైన ప్రాజెక్ట్ ఇది. అయితే ఈసినిమా ప్రారంభమై చాలా కాలమవుతుంది. ఇంకా ఈ సినిమా సెట్స్ లోనే ఉంది. దిల్ రాజుసొంత నిర్మాణ సంస్థలోనే పట్టాలెక్కించిన చిత్రమిది. అయితే ఇదే సమయంలో రాజుగారు కొన్ని భారీ బడ్జెట్ చిత్రాలు కూడా పట్టా లెక్కించారు. దీంతో నిర్మాణ పరంగా ఇబ్బందులు తలెత్తడంతో సెల్ఫిష్ ని తాత్కాలికంగా వాయిదా వేసారు. అయితే ఈ వాయిదా అన్నది అశిష్ సహా ఇవానా కెరీర్ పై కూడా ప్రభావం పడింది. ఇద్దరు ఆ ప్రాజెక్ట్ బాండ్ అయి ఉన్నారు. కొత్త సినిమా అవకాశాలు రాకపోవడంతో గ్యాప్ ఏర్పడింది. అశిష్ సంగతి పక్కన బెడితే? ఇవానాకి తెలుగులో మంచి క్రేజ్ ఉంది. నటిగా తొలి సినిమాతోనే ప్రూవ్ చేసుకుంది. ఈనేపథ్యంలో తెలుగులో పెద్ద హీరోయిన్ అవుతుంది అన్న అంచనాలు సైతం తెరపైకి వచ్చాయి. కానీ సెల్ఫిష్ ఇంకా సెట్స్లోనే ఉండటతో కొత్త ఛాన్సులు రాలేదు. అటు తమిళ్ లో కూడా అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది ఒక్క సినిమాతోనే ప్రేక్షకుల ముందు కొచ్చింది. మాలీవుడ్ లో కూడా సినిమాలు చేయలేదు. తొలుత కెరీర్ అక్కడే ప్రారంభించింది. అటుపై మరింత మెరుగైన కెరీర్ కోసం కోలీవుడ్ లో లాంచ్ అయింది. అక్కడ బాగానే ఫేమస్ అయింది. అక్కడ నుంచి టాలీవుడ్ కి షిఫ్ట్ అయితే మొదటి కే మోసం వచ్చింది. ఇలా ఇవానా కెరీర్ డే బై డే మరింత నెమ్మదిస్తుంది

# మా తాత రసికుడు

## : చిరంజీవి వ్యాఖ్యలు వైరల్

సరదా కామెంట్లు చేయడంలో మెగాస్టార్ చిరంజీవి ఎప్పుడూ ముందుంటారు. నిజ జీవితంలో కూడా ఆయన ఎంతో సరదాగా ఉంటారు. తాజాగా ఆయన మరోసారి అందరినీ కడుపుబ్బ నవ్వించారు. బ్రహ్మానందం, ఆయన కుమారుడు గౌతమ్ కలిసి నటించిన 'బ్రహ్మ ఆనందం' ప్రీరిలీజ్ ఫంక్షన్ కార్యక్రమానికి చిరంజీవి హాజరయ్యారు. ఈ ఫంక్షన్ లో తాత గురించి మాట్లాడాలని చిరంజీవిని యాంకర్ సుమ అడిగారు. దీంతో ఆయన మాట్లాడుతూ... నీకు ఎవరి బుద్ధులు వచ్చినా పర్వేదు కానీ, మీ తాత బుద్ధులు మాత్రం రాకూడదని మా అమ్మ తరచూ చెప్పేదని తెలిపారు. ఎందుకంటే తమ తాత మహా రసికుడని, తనకు ఇద్దరు అమ్మమ్మలని సరదాగా చెప్పారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613